జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 26 | మే | 2026 • పేజీలు : 7



# చదువుతోనే పేదవాడు ధనవంతుడు కాగలడు మంత్రి తుమ్మల

- విశ్వశాంతి విద్యార్థికి మంత్రి తుమ్మల సత్కారం
- యండి మహబూబ్ అర్బాజ్ అలీ చదువుకు చేయూతనిస్తా



సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి) క్రమ శిక్షణ, విలువలతో కూడిన చదువుతో పేదవారు సైతం ధనవంతులు కాగలరని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. తెలంగాణ పాలీసెట్–2026 ప్రవేశ పరీక్షలో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం

మిగతా 2 లో...



# మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలు

## సీఎం రేవంత్ రెడ్డి

- ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాలకు వర్చువల్ గా శంకుస్థాపన
- మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లులు, లాజిస్టిక్ పార్కుల ఏర్పాటు
- మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం
- సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి
- మహిళలు ముందుండాలి
- మహిళా సంఘ భవనాల శంకుస్థాపన, ఇందిరమ్మ చీరల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూల స్తంభాలని, మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయడంతో పాటు మహిళల కోసం రూపొందించిన నూతన డిజైన్ ఇందిరమ్మ చీరలను ఆవిష్కరించారు.సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో పాటు అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జిల్లా మహిళా సంఘాల ప్రతినిధులు ఖమ్మం కలెక్టరేట్ నుండి వర్చువల్ గా పాల్గొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు నిర్వహించే వ్యాపారాలు సొంత భవనాల నుంచి సాగేందుకు ప్రభుత్వం అద్భుత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒకేసారి 8 వేల మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మంత్రి సీతక్కకు ప్రత్యేక

మిగతా 2 లో...

# తీవ్ర ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



- వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లాలో తీవ్ర ఎండలు,వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు

మిగతా 2 లో...

# పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు

- లక్ష రూపాయల జరిమానా
- ప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ఇంట్లో ఒంటరిగా ఉన్న పదహారేళ్ల మానసిక వికలాంగురలైన బాలికను మాయమాటలతో కిడ్నాప్ చేసి బయటకు తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి జీవితకాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి బి.శ్రీనివాస్ రావు సోమవారం తీర్పు వెల్లడించారని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం

మిగతా 2 లో...

# ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి
- డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి
- యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్నయాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మిగతా 2 లో...



## తీవ్ర ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు.బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.భారీ భోజనాలు,మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని,చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం,తలనొప్పి, తల తిరగడం,వాంతులు,అలసట,చెమట ఆగిపోవడం,స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## చదువుతోనే పేదవాడు ధనవంతుడు కాగలడు

(మొదటి పేజీ తరువాయి...)

ఫస్ట్ ర్యాంక్ సాధించిన విశ్వశాంతి స్కూల్ (సత్తుపల్లి) విద్యార్థి మహ్మద్ మహబూబ్ అర్బాజ్ అలీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఘనంగా సత్కరించారు. అతని ఉన్నత చదువుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. సత్తుపల్లి ప్రాంతం నుంచి తొలిసారిగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు రావడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత విద్యలో రాణించి సత్తుపల్లి ఖ్యాతిని మరింత పెంచాలని అర్బాజ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, అఫ్జల్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను తుమ్మల అభినందించారు.

## పోక్సో కేసులో నిందితులకు జీవిత ఖైదు

(మొదటి పేజీ తరువాయి...)

2024 మే 6 న నిందితుడైన బత్తుల చంద్రశేఖర్ ( కెసిఆర్ టవర్స్, టేకులపల్లి, ఖమ్మం) మానసిక రుగ్మతతో బాధపడుతూ ఇంట్లో వున్న బాధితురాలైన బాలికకు ఐస్‌క్రీం ఇస్తానని చెప్పి, మాయమాటలతో బలవంతంగా శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు,వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదించారు.విచారణ అధికారి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ , భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ డి. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోం గార్డ్ చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## పసారా యాక్ట్ ఉల్లంఘించిన సెక్యూరిటీ ఏజెన్సీ లపై కేసు నమోదు

- టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సెక్యూరిటీ ఏజెన్సీ లపై తనిఖీ నిర్వహించి పసారా యాక్ట్ ప్రకారంగా లైసెన్సులు లేకుండా,ప్రైవేటు ఏజెన్సీలను నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసుల నమోదుకు చర్యలు చేపట్టడమైనది . సెక్యూరిటీ ఏజెన్సీల వివరాలు నిర్వహిస్తున్న వీరెల్లి నవనీత్ చౌదరి సెక్యూరిటీ అండ్ హౌస్ కీపింగ్, మ్యాన్ పవర్ సర్వీసెస్– వీరెల్లి శ్రీనివాసరావు,పసారా సెక్యూరిటీ,హౌస్ కీపింగ్ సర్వీసెస్– పి . సుభాష్,ఎం ఆర్ సెక్యూరిటీ హౌస్, కీపింగ్ సర్వీసెస్ గొల్లమందల మంగయ్య,సమైక్య హౌస్ కీపింగ్ సర్వీసెస్ యజమాని మందాడి సామ్రాజ్యం కూడా గత కొంతకాలం నుండి పి ఎస్ ఏ ఆర్ ఏ యాక్ట్ ఉత్తర్వులను ఉల్లంఘించి కొంతమంది వ్యక్తులకు ప్రైవేట్ గా సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలు కల్పిస్తున్నందున వీరందరిపై కేసు నమోదుకు చర్యలు తీసుకొనబడినది. ఇలాంటి సెక్యూరిటీ ఏజెన్సీలు ఎవరైనా పసారా యాక్ట్ ద్వారా లైసెన్సులు పొందకుండా నిర్వహిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అని ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ హెచ్చరించారు.

# మహిళలే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలు

(మొదటి పేజీ తరువాయి...)



అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని భావించిన ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని అన్నారు.మహిళలను బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే దిశగా మహిళా సంఘాల ద్వారా వెయ్యి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి నడుపుతున్నామని తెలిపారు.తొలి విడతగా 500కు పైగా బస్సులను పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, రిలయన్స్ వంటి సంస్థలతో సమన్వయం చేసుకుంటూ మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలే కాకుండా వ్యాపార నైపుణ్యాలు అందించేందుకు వీ–హబ్ ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించి రైస్ మిల్లులు, పెద్ద గోదాములు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మహిళా సంఘాలు సేంద్రియ వ్యవసాయం, సహజ వ్యవసాయ ఉత్పత్తుల ప్రోత్సాహంలో కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. మహిళలు పంట మార్పిడి విధానంపై కూడా విస్తృత అవగాహన కల్పించాలని సీఎం మహిళలకు, అధికారులకు సూచించారు. ఖమ్మం రైతులు మంచి అభ్యున్నతితో ఉన్నారని,కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ వంటి కమర్షియల్ పంటల వైపు మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ చీరలను మహిళలు ఆదరిస్తుండడం సంతోషకరమని, వచ్చే ఏడాది మహిళలకు నూతన డిజైన్ చీరలను అందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వి.ఓ భవనాలను నిర్మిస్తున్నామని తెలపగా, డిసెంబర్ 9 లోపు వి.ఓ భవనాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.సిరివెన్నెల ఎఫ్.పి.ఓ కృష్ణవేణి, ఖమ్మం జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొట్టే విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘ భవనాల నిర్మాణం కొనసాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక కార్యక్రమాల్లో మహిళలు ముందుండి పాల్గొంటున్నారని తెలిపారు. ఇందిరా మహిళా డైరీ, పెట్రోల్ బంకులు, మహిళా మార్టులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు వంటి అనేక కార్యక్రమాలను మహిళల కోసం అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ప్రత్యేకంగా భవనాలు కేటాయిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీరామ్, సంబంధిత అధికారులు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)



సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఏస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు.ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించుకోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా,ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియోగించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని పేర్కొన్నారు.1997–98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని,అదే సమయంలో దేవాదుల,దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు.నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని,రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు.2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగుతున్నాయని,వాటిని పూర్తి చేస్తామని చెప్పారు.సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైప్ లైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని,మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై, ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు.డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11 వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.మొదట పినపాక, తరువాత కొత్తగూడెం,అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని,కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు,స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని,ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు.భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని,జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు..గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు.దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు .కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించు కోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏపిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు,ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టిడిపి ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం

- డా, వాసిరెడ్డి రామనాథం
- మే 27, 28న జరిగే మహానాడు వేదికగా సప్తపది (ఏసి) ఫంక్షన్ హాల్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**
తెలుగుదేశంపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులతో ఖమ్మం పార్లమెంట్ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, టిడిపి పార్టీ జిల్లా నాయకత్వం కలిసి ఈ నెల జరగబోయే 27, 28, తేదీలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది, ఇట్టి కార్యక్రమం ఖమ్మం నగరంలోని సప్తపది (ఏసీ) ఫంక్షన్ హాల్ వేదిక నిర్ణయించడం జరిగింది, అనంతరం మహానాడు సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కన్నుల పండుగగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కాపా కృష్ణమోహన్,కొండబాల కర్ణాకర్,వడ్డేం విజయ్,వనమా వాసు, చేకూరి చలపతిరావు, తాతా సుధాకర్,ఆర్ ఎం వరలక్ష్మి, రామయ్య, గుత్తా సీతయ్య, మీగడ రామారావు, కాట్రం స్వామి,వాసిరెడ్డి భాస్కరరావు, మల్లెంపాటి అప్పారావు, మందడపు సుధాకర్, రావుట్ల సత్యనారాయణ, పెనుగొండ ఉపేందర్, కిలారు సురేందర్,రాయల కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో నేడే టిఆర్ఎస్ జెండా పండుగ




**వైరా మే 25 ప్రజా జ్యోతి** వైరా నియోజకవర్గ కేంద్రంలో రింగ్ రోడ్డు సెంటర్ ఇండోర్ స్టేడియం ఎదురుగా తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జండా పండగ సందర్భంగా నేడు ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవరపు జగదీష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరగనుంది.ఆయన విలేకరులతో మాట్లాడుతు, జెండా పండగ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. జగదీష్ తో పాటు వైరా నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు షేక్ యూసుఫ్ ఖాన్, టిఆర్ఎస్ వైరా అధ్యక్షులు గున్నాల సురేష్ గౌడ్, భవన కార్మికుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కన్నెగంటి రవి, మండల నాయకులు కొమ్ము కొండలరావు, కర్నగంటి మధుబాబు, యువసేన విభాగం నాయకుడు పూర్ణ కంటి ప్రేమ్ కుమార్, టిఆర్ఎస్ మండల నాయకుడు పానుగంటి సురేష్, కాంద్ర రవి, మహిళా నాయకులు ఝాన్సీ, వేల్పుల దయామని, ఉన్నారు.

# సిపిఎం రాష్ట్ర నేత సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

- సామినేని రామారావు సతీమణి సామినేని స్వరాజ్యం
- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**చింతకాని మే 25 ప్రజాజ్యోతి ప్రతినిధి :**మండల పరిధిలోనే పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావుని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర బృందం సోమవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సానుకూలంగా స్పందించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జగ్గుల జాన్ వెస్లీ ఆధ్వర్యంలో రాష్ట్ర బృందం, జిల్లా నాయకత్వం, సామినేని రామారావు సతీమణి సామినేని స్వరాజ్యం ఈ వినతి పత్రం అందజేశారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావును పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కాండ్ర పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తోపాటు మరికొంతమంది గుర్తి తెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి 31 అక్టోబర్ 2025 అత్యంత దారుణంగా హత్య చేశారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. సామినేని రామారావు బతికి ఉంటే పాతర్లపాడులో సిపిఎం ను ఓడించటం సాధ్యం కాదని, రాజకీయ కక్షతో ఆ గ్రామానికి చెందిన పైన పేర్కొన్న వారు కుట్రపన్నీ అత్యంత కిరాతకంగా హత్య చేశారని వివరించారు. రామారావు హత్య జరిగి నేటికీ ఏడు నెలలు అవుతుందని పేర్కొన్నారు. తన భర్తను హత్య చేసిన వారిని తాను స్వయంగా చూసి వారి పేర్లు కూడా చెప్పి చింతకాని పోలీస్ స్టేషన్ లో సామినేని రామారావు భార్య స్వరాజ్యం పిటిషన్ ఇచ్చారని తెలిపారు. కానీ పోలీసుల నేటి సామినేని రామారావు హత్య కేసులో నిందితులను అరెస్టు చేయలేదని పేర్కొన్నారు రామారావు నిస్వార్థ ప్రజానాయకుడని తెలిపారు. పాతర్లపాడు గ్రామానికి రెండుసార్లు ఏకగ్రీవ సర్పంచిగా పని చేశారని, ఆయన సతీమణి స్వరాజ్యం ఒకసారి సర్పంచ్ గా పని చేశారని తెలిపారు. పేదలకు సొంత స్థలాన్ని ఇండ్ల స్థలాలకు పంచిన చరిత్ర రామారావుది అని తెలిపారు. సిపిఎం జిల్లా, రాష్ట్ర నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని పేర్కొన్నారు. సుమారు 50 సంవత్సరాలు పాటు సిపిఎం లో, ప్రజా సంఘాలలో పని చేశారని తెలిపారు. పేదలు, రైతుల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారు అన్నారు. గత కొంతకాలంగా పాతర్లపాడులో రామారావు ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నారని, ఇది సహించలేని సంఘ విద్రోహ శక్తులు ఆయన ఉంటే మనుగడ సాగదని భావించి కుట్ర చేసి హత్య చేశారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. రామారావుని హత్య చేసిన హంతకులను,కుట్రకు పాల్పడిన వారిని అరెస్టు చేసి చట్టా రీత్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టీ జ్యోతి,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,మల్లు లక్ష్మి,తీగల సాగర్ సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ఉన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు సత్తుపల్లి నుండి ప్రత్యేక ఎక్స్ ప్రెస్

- ఈనెల 30 నుండి రాత్రి 9 గంటలకు బస్సు
- వెల్లడించిన డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ



**సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)** కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు సత్తుపల్లి డిపో నుండి ఒక ప్రత్యేక ఎక్స్ప్రెస్ బస్సు ను ఈనెల 30 శనివారం ఏర్పాటు చేయనున్నట్టు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సరస్వతి అంత్యపుష్కరాలు కాళేశ్వరం లో జరుగుతున్న సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈనెల 30 శనివారం రాత్రి తొమ్మిది గంటలకు సత్తుపల్లి నుండి ఎక్స్ప్రెస్ బస్సు బయలుదేరి, మరుసటి రోజు శనివారం ఉదయం నాలుగు గంటలకు కాళేశ్వరం చేరుకుంటుంది అని అన్నా రు. భక్తులు కాళేశ్వరం లో సరస్వతి అంత్యపుష్కరాల సందర్భంగా స్నానమాచరించి, పూజల అనంతరం ఆదివారం ఉదయం 7 గంటలకు కాళేశ్వరం నుండి బయలుదేరి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో ఉన్న రామప్ప గుడి, గణపేశ్వరాలయం లను సందర్శించే వీలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఇందుకుగాను రాను పోను చార్జి పెద్దలకు రూ.. 1200 రూపాయలు, పిల్లలకు రూ.. 600 రూపాయలు గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ బస్సు నందు మహాలక్ష్మి స్కీం వర్తింప చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9866619189, 9959225990, 9550767375 లను సంప్రదించాలని ఆయన కోరారు.

# జిల్లా మైనారిటీ అధ్యక్షుల నియామకం కొరకు దఖాస్తుల స్వీకరణ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు మైనారిటీ సెల్ అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి ల సమక్షంలో రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ అధ్యక్షులు మహ్మద్ ఇర్ఫాన్ అలీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా మైనారిటీ అధ్యక్షుల , నగర మైనారిటీ అద్యక్షుల పదవుల కొరకు జిల్లా లోని మైనారిటీ ఆశావాహ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రిలు మాట్లాడుతూ ఈరోజు మైనారిటీ అభ్యర్థుల నుండి 27 దరఖాస్తులు అందాయని వాటిని పరిశీలన నిమిత్తం రాష్ట్రమైనారిటీ సెల్ అద్యక్షులు ఇర్ఫాన్ అలీ కి అందించటానికి పంపినామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి ఏలూరి శ్రీనివాస్ రావు,కోసూరి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండే ఎండలకు నివారణ చర్యలు చేపట్టండి

- సి.ఎస్.ఆర్ నిధులతో నివారణ చర్యలు చేపట్టాలి
- సింగరేణి జిఎం కి వినతి పత్రం అందించిన నంబూరి

**సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)**సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బానోత్ విజయ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీరంరాజుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలోతీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం వెంటనే అత్యవసర చర్యలు చేపట్టాలనీ,సత్తుపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం నమోదవుతున్న తీవ్రమైన ఎండలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నయని ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ప్రజల ఆరోగ్య రక్షణను దృష్టిలో పెట్టుకొని వెంటనే అత్యవసర చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేశారు.వెంటనే చేపట్టవలసిన అత్యవసర చర్యలు తాగునీటి సదుపాయాలు,ప్రతి కాలనీ, గ్రామంలో చల్లని తాగునీటి కేంద్రాలు ఏర్పాటు,ఉచిత వాటర్ ట్యాంకర్లు నడపాలి ఆర్ ఓ ప్లాంట్లను తక్షణమే ఏర్పాటు,హీట్ రిలీఫ్ చర్యలు,బస్ స్టాప్ లు, ప్రజా ప్రదేశాల్లో షేడ్ షెల్టర్లు నిర్మించాలి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, గ్లూకోజ్ పంపిణీ,ఆరోగ్య సేవలు,మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలనీ, హీట్ స్ట్రోక్, శ్వాసకోశ సమస్యల కోసం ప్రత్యేక వైద్య బృందాలు ఏర్పాటు చేయాలినీ,చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రత్యేక ఆరోగ్య సేవలు అందించాలి దుమ్ము కాలుష్య నియంత్రణ,రోడ్లపై నిరంతర వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలని,బొగ్గు రవాణా వాహనాలను తప్పనిసరిగా కవర్ చేయాలిఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని,పర్యావరణ పరిరక్షణ,భారీ స్థాయిలో వృక్షారోపణ చేపట్టాలి,గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని,సి ఎస్ ఆర్ నిధుల వినియోగం,ప్రభావిత గ్రామాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలనీ,వేసవి అత్యవసర సేవల కోసం ప్రత్యేక నిధులు విడుదల చేయాలి,ప్రజల ఆవేదన,ఓపెన్ కాస్ట్ ప్రాంతాల ద్వారా కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్నప్పటికీ, ప్రభావిత గ్రామాల ప్రజలు ప్రాథమిక సదుపాయాల కోసం ఇబ్బంది పడటం బాధాకరం. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భవిష్యత్తు రక్షణలో సింగరేణి యాజమాన్యం సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి.ప్రజల ప్రాణాల కంటే లాభాలు ముఖ్యమవకూడదు.ఎండల తీవ్రతలో ప్రజలకు అండగా నిలవాలి.ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ నిధులు సత్తుపల్లి ప్రాంతానికి ఎంత నిధులు విడుదల చేశారు.ఎన్ని నిధులు ఖర్చు చేశారు.ఏ పనులు చేపట్టారు తదితర వివరాలు ఆర్ టి ఐ ద్వారా వివరాలు తెలపాలని,వెంటనే సింగరేణి యాజమాన్యం మేము లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షాన ప్రజలతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తున్నాం.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు సాలి శివకృష్ణ, సీనియర్ నాయకులు భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, ఎస్ కె రహమతుల్లా,మాజీ మండల అధ్యక్షుడు పరస రాంబాబు,సీనియర్ నాయకులు చీకటి వసంతరావు,మాజీ పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగ స్వామి పాల్గొన్నారు.



## వడదెబ్బకు వృద్ధుడు మృతి



**సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన పాలకుర్తి ఆదినారాయణ( ఆదాము ) 68 సం ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం పెనుబల్లి తాసిల్దార్ కార్యాలయంలో భూమి వివాద సమస్యపై,తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడానికి టీ.వీ.ఎస్ ఎక్సెల్ పై ప్రయాణం చేస్తుండగా సుమారు ఉదయం 11 గంటల సమయంలో ఎండ తీవ్రతకు గురై,ద్విచక్ర వాహనం పై నుండి కింద పడిపోయాడు. స్థానికుల సహాయంతో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి పరిస్థితి విషమించింది అని తెలపడంతో,మెరుగైన వైద్యం అందించడానికి ఆంధ్ర ప్రాంతంలోని తిరువూరు ప్రముఖ ఆసుపత్రికి తరలించారు. వైద్య సేవ అందిస్తున్న సమయంలోనే ఆదినారాయణ (ఆదాము ) మరణించారని తెలిపారు.

## స్త్రీ శక్తి భవన శంకుస్థాపన

- పాల్గొన్న సర్పంచ్, ఎంపీడీఓ



**కారేపల్లి, మే 26, ప్రజా జ్యోతి:** డ్వాక్రా మహిళల సమావేశాల కొరకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం మంజూరుచేసిన స్త్రీ శక్తి భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం వర్చువల్ పద్ధతి లో 8000 భవనాలకు శంకుస్థాపన చేయాగా,సింగరేణి మండలం భాగ్యనగర్ తండా లో 2 భవనాలకు కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యక్షంగా సర్పంచ్ బానోత్ హీరాలాల్, ఎంపీడీఓ మల్లెల రవీంద్రప్రసాద్ లు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం చేశారు,ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతు మహిళలకు అధిక ప్రాధన్యం ఇస్తున్న ఏకైక ప్రభు త్వం తెలంగాణ ప్రభుత్వం అని మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం తో ముందుకు వెళ్తుందని, ఈ భవనలు మహిళకీ చాలా ఉపయోగకరంగా ఉండి వారి సమావేశాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సీసీ రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డ్ సభ్యులు గాంధీ, సుమ, సంధ్య, నాయకులు భీముడు నాయక్,రాందాస్, రాంచందర్,బాబు,అప్పారావు,సెర్ప్ సిబ్బంది గౌస్ పాషా మహిళాసంఘ బాద్యులుఅరుణ,బేగంకొనారి,నీలా బుజ్జి స్థలదాతలు శంకర్, బుజ్జి, పంచాయితీ సిబ్బంది రాందాస్ హేంచంద్,గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో కూలీ మృతి

- నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్
- ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :**ఖమ్మం రూరల్ మండలంలోని దారేడు గ్రామానికి చెందిన సిపిఐ కార్యకర్త షేక్ ఇమామ్ (45) ఖమ్మం నగరంలో రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే వారు. ఈ నెల 24వ తేదీన ఎండ తీవ్రతకు గురై అస్వస్థత చెందగా, రాత్రి సమయంలో ఇంటి వద్ద మృతి చెందారు.సోమవారం ఈ విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కూలీ షేక్ ఇమామ్ వడదెబ్బతో మృతి చెందడం అత్యంత బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు బత్తిని సీతారాములు, షేక్ నూర్షా, షేక్ మీరా, చిన్నప్ప, సుభాని, షేక్ నూరుద్దీన్, షేక్ జాఫర్, పీరుదోస్ తదితరులు పాల్గొన్నారు.

# 12 మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం

- * మండల కేంద్రంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం
- * విదేశీ సేవా సంస్థల సహకారంతో ఈ ట్యాంకులు ఏర్పాటు
- * శంకుస్థాపన చేసిన ఎస్ ఎస్ సేవా ట్రస్ట్ ప్రతినిధులు , బోనకల్ గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు
- * ప్రజలకు చల్లని తాగు నీరు అందించడమే మా లక్ష్యం
- * బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ , ఉప సర్పంచ్ బానోత్ కొండ





**బోనకల్, మే 25 (ప్రజా జ్యోతి ):**వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న వేళ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతూ బోనకల్ మండల కేంద్రంలో పన్నెండు మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి , ఉప సర్పంచ్ కొండ తెలిపారు. మండల కేంద్రానికి నిత్యం వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఎండ తీవ్రతలో దాహంతో ఇబ్బందులు పడకుండా ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ఈ మంచినీటి ట్యాంకులను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులకు ఎస్ ఎస్ సేవా ట్రస్ట్ ప్రతినిధులు షేక్ మహబూబ్ పాషా, జానీమియా, గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోత్ కొండ కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల కేంద్రానికి వచ్చే రైతులు, కార్మికులు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఎండల్లో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా ప్రధాన కూడళ్లలో మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఖమ్మం బస్టాండ్ సెంటర్, మండల అభివృద్ధి కార్యాలయం, సాయిబాబా ఆలయం, బోసు బొమ్మ సెంటర్, శివాలయం, తిరుపతమ్మ ఆలయం, వైకుంఠధామం, ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు తదితర ప్రజా రద్దీ ప్రాంతాల్లో ఈ ట్యాంకులు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు.వేసవి కాలంలో తాగునీరు ప్రజలకు అత్యవసర అవసరమని, ప్రజా సేవే ప్రధాన ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో సేవా సంస్థల సహకారంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మంచినీటి ట్యాంకులను విదేశీ సేవా సంస్థల సహకారంతో బాబు విద్యా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సేవా ట్రస్ట్ అధినేత షేక్ మొహమ్మద్ రఫీ సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలుపుతూ మంచినీటి ట్యాంక్ నమూనా చిత్రాన్ని విడుదల చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్న గ్రామపంచాయతీపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో వేసవి కాలంలో తాగునీటి సమస్యకు ఈ ట్యాంకులు ఎంతో ఉపశమనం కలిగిస్తాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు తరాల ఆత్మీయ సమ్మేళనం

- చెరుకూరి మామిడితోటలో యర్రా కుటుంబ సంబరలు



**ఖమ్మం ప్రజా జ్యోతి :**ఖమ్మం నగర శివార్లలోని చెరుకూరి వారి మామిడితోటలో ఆదివారం యర్రా కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.తెల్దార్‌పల్లి గ్రామానికి చెందిన యర్రా యలయ్య, నాగమ్మ దంపతుల సంతానం, ఐదుగురు కుమారులు యర్రా నాగయ్య,రామస్వామి,భద్రయ్య,వెంకటాద్రి, చిన్న వెంకన్నల కుటుంబాలు సుమారు 120 మంది సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమ్మేళనంలో యర్రా గురుమూర్తి,యర్రా రమేష్,యర్రా గంగాధర్, యర్రా కొండలు రావు,యర్రా రాజేంద్ర ప్రసాద్ (ఆర్ పి ), యర్రా చిన్న నర్సయ్య, యర్రా నాగరాజు,యర్రా చిన్న వెంకయ్య మరియు ఇతర కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నాలుగు తరాలకు చెందిన మనవలు,మనవరాళ్లు,మునిమనవలు,మునిమనవరాళ్లు అందరూ ఒక్కచోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆటలు, పాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో మామిడితోట ప్రాంగణం కోలాహలంగా మారింది. పెద్దల ఆశీస్సులతో చిన్నారుల కేరింతలతో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.కుటుంబ పెద్దలు మాట్లాడుతూ,బేధాభిప్రాయాలకు తావులేకుండా అందరం ఐక్యతతో కలిసిమెలిసి ఉండటమే మా తాత యలయ్య మాకు నేర్పిన సంస్కారం. ఇలాంటి కార్యక్రమాలతో కుటుంబ సంబంధాలు మరింత బలపడతాయి. నాలుగు తరాలు ఒకే వేదికపై కలుసుకోవడం ఎంతో సంతోషంగా, మరువలేని అనుభూతిగా ఉందని అన్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి,పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.భవిష్యత్తులో కూడా ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు.

## జీలుగు విత్తనాలతో రైతులకు శ్రేయస్కరం దాసరి



**సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి )**జీలుగు విత్తనాలతో రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని, మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) అన్నారు. సోమవారం సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తుమ్మూరు కృష్ణారెడ్డి వారి ఆధ్వర్యంలో జిలుగు విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విత్తనాలు రైతులకు చాలా ఉపయోగపడతాయని, పంట దిగుబడి అధికంగా వస్తుందని, 40 రోజుల ముందు పొలంలో జీలుగు విత్తనాలు చల్లునట్లయితే ఆ పొలానికి పచ్చి రొట్టె ఎరువు ఎంతగానో పడుతుందని, భూమిలో బంగారం కూడా పండించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది,రైతులు, మధుబాబు యూత్ సభ్యులు ఉన్నారు.

# మండే ఎండల కు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ
- వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి
- అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దు



**బోనకల్, మే 25(ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లాలో తీవ్ర ఎండలు వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ సోమవారం తెలిపారు. మండలంలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. వృద్ధులు చిన్నపిల్లలు గర్భిణీలు అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని పుచ్చకాయ దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని పలుచటి లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. భారీ భోజనాలు మద్యం కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని, చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కోరారు. పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు.

వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం తల నొప్పి తల తిరగడం వాంతులు అలసట చెమట ఆగిపోవడం స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వడదెబ్బ పై అవగాహన



**మధిర ప్రజా జ్యోతి** జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు ఆదేశాల మేరకు మధిర మండలం పీహెచ్ సీ దెందుకూ రు వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లూరు బీసీ కాలనీలో గ్రామ సర్పంచ్ చేకూరి అది లక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి బీపీ, షుగర్ పరీక్షలు వృద్ధులకు నిర్వహించి తగిన మందులు ఇచ్చారు. అదే విధంగా వడదెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంపూర్ణముగా పారా మెడికల్ సిబ్బంది వివరించారు. ఓ ఆర్ యస్ ద్రావణం ఎలా తయారు చేసుకోవాలో ప్రాక్టికల్ గా కలిపి చూపించడం జరిగింది. ఆశ, అంగన్వాడీ లు, ఐకేపీ కార్యకర్తల వద్ద ఓ ఆర్ యస్ పాకెట్స్ నిల్వ ఉంచినారు. కొంతమంది వృద్ధులకు ఓ ఆర్ యస్ పంపిణి చేసినారు. మండలంలో పీహెచ్ సీ పరిధిలో ఏమర్జెన్సీ వైద్య బృందాలు ఏర్పాటు చేసినట్లు పీహెచ్ సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం పల్లె దవఖానా ఎమ్ ఎల్ హెచ్ పి ఐశ్వర్య హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, ఎఎన్ఎమ్ సత్య వాణి, అంగన్వాడీ ప్రసన్న కుమారి ఎఎన్ఎమ్ విజయ కుమారి, అంగన్వాడీ లు లక్ష్మి ప్రసన్న,బి నాగమణి, ఆశ కార్యకర్త, చంద్రకళ, గ్రామ ప్రజలు, పెద్ద లు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులను ఖండించిన బిజెపి

- ఖండించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు



**బోనకల్, మే 25 (ప్రజా జ్యోతి ):** బోనకల్ మండలంలో పలువురు మీడియా ప్రతినిధులపై అరాచక వాదుల భౌతిక దాడులను బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు సోమవారం మీడియా సమావేశం లో తీవ్రంగా ఖండించారు. మండల పరిధిలోనే మీడియా ప్రతినిధులు కథనాలు రాశారనే కక్షతో మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులకు దిగటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. పత్రికా స్వేచ్ఛపై దాడులు చేయటం అనేది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చా అన్నారు. భౌతిక దాడులను ఎట్టి పరిస్థితులను ఎవరు సమర్థించకూడదని , మీడియా ప్రతినిధులపై మండలంలో కొంత మంది అరాచకవాదులు దాడి చేయడానికి ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులకు పాల్పడిన వారిపై పోలీసుల చట్టపరమైన చర్యలు తీసుకోనీ వారిని వెంటనే శిక్షించాలని ఆయన కోరారు.

## రైతులపై మీద ఏలాంటి కేసు నమోదు కాలేదు

- చింతకాని ఎస్సై వేరేందర్

**చింతకాని మే25 ప్రజాజ్యోతి ప్రతినిధి** :చింతకాని పోలీస్ నాడు చింతకాని సొసైటీ కి తాళం వేసిన విషయంలో రైతుల మీద ఎలాంటి కేసు నమోదు కాలేదు. ఆ సమయంలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన పొనుగోటి రత్నాకర్ ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ చింతకాని, జనగ బోయిన కిట్టయ్య బిఆర్ఎస్ మండల్ లీడర్ మరియు ఆకుల చంద్రయ్య బిఆర్ఎస్ మండల్ లీడర్ ముగ్గురు వ్యక్తులు మా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే ముందుగా లారీలు పంపించాలి అని అక్కడున్న రైతులను మరియు సొసైటీ సిబ్బందిని లోపలికి పోనివ్వకుండా గేటుకు తాళం వేయడం జరిగింది. ఆ విషయంలో చింతకాని సొసైటీ సిబ్బంది ఇచ్చిన దరఖాస్తు పై ఆ ముగ్గురు పైన మాత్రమే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.రైతుల పైన కేసును నమోదు చేసినారు అనేది అవాస్తవం. నాయకుల పై చట్టపరంగా నమోదు చేసిన కేసులను కొంతమంది వ్యక్తులు రైతులు పై కేసులుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు రైతులపై ఎటువంటి కేసు నమోదు కాలేదు. మొక్కజొన్న కొనుగోలు సంబంధించి రైతులకు ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వస్తే సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడతాయి. సమస్యల పరిష్కారం పేరుతో పార్టీ నాయకులు ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టినైతే వారిపైన చర్యలు తీసుకోబడతాయి.

## 08 వ రోజుకు చేరిన ఐకెపి వి ఓ ఏ ల సమ్మెకు సీఐటీయూ అండ"

- కనీస వేతనం 26 వేలు ఇచ్చే వరకు పోరు చేయండి: మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)



**వేంసూరు,మే25 ప్రజాజ్యోతి** గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో సేవ చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలలో ప్రచారం చేస్తూ ఐకెపి లో వి.ఓ.ఏ. లుగా ఏళ్ళతరబడి నుండి పని చేస్తున్నప్పటికీ కనీస వేతనాలు,ఆరోగ్య,ప్రమాద బీమాలు పాలకులు ఇవ్వడం లేదని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆగ్రహించిన వి.ఓ.ఏ. లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జె.ఏ.సి.ఆధ్వర్యంలో నిర్వధిక సమ్మె చేపట్టి సోమవారానికి 08 రోజులు గడిచింది. 08 వ రోజు వేంసూరు లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన నిరవధిక సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మల్లూరు మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలని,సేర్ఫ్ ఉద్యోగాలుగా గుర్తించాలని, అర్హులైన వారికి సీసీ లు గా,అకౌంటెంట్ లు గా ప్రమోషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపు లో స్పష్టత లేదని కేవలం ఇండస్రియల్ కార్మికులకు మాత్రమే పెంచినట్లు చెప్పడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.వేతనాలు సాధించే వరకు ఐక్య పోరాటాలు చేయాలని ఆందోళనను తీవ్ర తరం చేయాలని సీఐటీయూ అండగా ఉంటుందని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో: కాటూరి మణి,వరకా శృంగారం, జయలక్ష్మి,వరలక్ష్మి,దేవమని,ప్రసాద్,రాధాకృష్ణ,పుష్ప తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ తల్లి విగ్రహానికి డ్యామేజీ

- వేంసూరు మండలం సత్య నారాయణపురం గ్రామంలో జరిగిన సంఘటన



**వేంసూరు మే 25 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని అమ్మపాలెం పంచాయతీలో గల సత్యనారాయణపురం గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి డ్యామేజ్ జరిగింది పంచాయతీ పరిధిలోని చెట్లు నరుకుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది తెలంగాణ తల్లికి విగ్రహానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత పంచాయతీ వారిపై ఉన్నది ఇప్పటికైనా విగ్రహాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి మరల యధావిధి స్థానంలో విగ్రహం అదేవిధంగా ప్రవేశపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చెవిలో పువ్వులు పెట్టుకొని వివోఏ ల వినూత్న నిరసన



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం వివోఏ ల నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది సోమవారం వివోఏ లు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు ఈ ఈ సందర్భంగా వివోఏ ల అధ్యక్ష ఉపాధ్యక్షురాలు పగడాల కనకదుర్గ కొత్తపల్లి రాణి మాట్లాడుతూ ప్రభుత్వం వివో ఏ ల శ్రమకు తగిన వేతనం కల్పించాలని అర్హులైన వివోఏలకు పదోన్నతులు కల్పించాలని అదేవిధంగా వివోఎలకు ఉద్యోగ భద్రత కల్పించి తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి అర్హులైన వివో ఏ లను సీసీలుగా పదోన్నతిని కల్పించాలని వారు డిమాండ్ చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు జిల్లేపల్లి వెంకటేశ్వరమ్మ సైదమ్మ పద్మ పద్మజ నాగమణి ఏడుకొండలు సుజాత రజిత జరీనా ప్రశాంతి వరలక్ష్మి లావణ్య కమల సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## చోరి కేసులో నిందుతులకు మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా

- చింతకాని ఎస్సై వీరేందర్

**చింతకాని మే 25ప్రజాజ్యోతి ప్రతినిధి :** వదనం గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రావు అతని కుటుంబ సభ్యులతో ఈ ఏడాది జనవరి 15న తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి 20 తేదిన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఉండగా గమనించి ఎవరో దొంగలు పడ్డారని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లో బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు కొంత నగదు, టీవీ కనిపించకపోవడంతో చింతకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసి అట్టి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులైన కాకరకాయల నరేష్ (వందనం, కందుకూరి ) సోమాచారి (సత్తుపల్లి ) అను వారి వద్ద నుండి దొంగతనం చేసిన వస్తువులను రికవరీ చేసి నిందుతులను రిమాండ్ కు తరలించడం జరిగింది. దీనిలో నిందుతులను శిక్ష పడే విధంగా సరైన సాక్షాలను సేకరించి కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేయగా ఈరోజు మూడోవ అదనపు జె ఎఫ్ సి ఎం కోర్టు మెజిస్ట్రేట్ ఏ. ప్రవీణ్ గారు మూడు సంవత్సరాలు జైలు శిక్ష,ఐదు వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. దీనిలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీ. రాహుల్, విచారణ అధికారి ఎస్సై వీరేందర్, కోర్టు లేజనింగ్ ఆఫీసర్ ఎస్సై శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ విజయ్ కుమార్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినంధించారు.నేరం చేసిన నిందుతులు చట్టం నుండి తప్పించుకోలేరని, దొంగతనాలు చేస్తే కచ్చితంగా శిక్ష పడుతుంది.

## పామ్ ఆయిల్ తోటలో అగ్ని ప్రమాదం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లపాడు గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 10 ఎకరాల పామాయిల్ తోట పూర్తిగా మంటల్లో కాలిపోయింది. ఈ ఘటనలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత రైతులు షాబాద్ శ్రీనివాస్ రెడ్డి, షాబాద్ హనుమంతు రెడ్డి, మద్ది మల్లారెడ్డి లకు చెందిన పామాయిల్ తోటలు అగ్నికి ఆహుతయ్యాయి. చేతికొచ్చిన పంట పూర్తిగా బూడిదై పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతుల మోటార్లు, స్టార్టర్లు, పైపులు కూడా మంటల్లో కాలిపోయాయని తెలిపారు. భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు కోరారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన పామాయిల్ తోటలను ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి పరిశీలించారు. బాధిత రైతులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ పంతులు నాయక్, లింగా శ్రీనివాసరావు, షాబాద్ మాధవ రెడ్డి, తొండల రవి, సింగిరెడ్డి బోసి రెడ్డి, సింగిరెడ్డి రామిరెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, శ్యామల రామ్ రెడ్డి, రుద్ర ఉపేందర్, శావిడి కరుణాకర్, కొండం ప్రభాకర్, సంపేట శీను, పరికపల్లి సుదర్శన్, టీం పొంగులేటి పీఏస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరేంపుల బద్రిసాయి పాల్గొన్నారు.

## కల్లూరును ముంచెత్తిన ఈదురుగాలులు, భారీ వర్షం





**కల్లూరు, మే 25: ప్రజా జ్యోతి** కల్లూరు ప్రాంతంలో సోమవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో వీచిన బలమైన గాలులకు పెద్ద చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. మున్సిపాలిటీ పరిధిలోని పలు ఇళ్ల పైకప్పులు గాలుల ధాటికి నేలమట్టమయ్యాయి. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా బయటకు రావద్దని సూచించారు. విద్యుత్ పునరుద్ధరణ, చెట్ల తొలగింపు పనులు కొనసాగుతున్నాయి.

# గౌడ్ అన్నల జీవనాధారంపై దాడి

- **ఈతవనాలను తగలబెట్టిన వారి పై వెంటనే చర్యలు తీసుకోవాలి....**
- **గౌడ సంఘం మోకు దెబ్బ మండల అధ్యక్షులు రెడ్డి మల్ల నరేందర్, చావగాని ఉపేందర్ డిమాండ్....**



**తిరుమలాయపాలెం మే 25 (ప్రజా జ్యోతి)** తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం గ్రామం లో కల్లుగీత కార్మికుల జీవనాధారమైన ఈతవనాలను అన్యాయంగా తగలబెట్టడం తీవ్ర ఆవేదన కలిగించే ఘటన అని గౌడ సంఘం మోకు దెబ్బ మండల అధ్యక్షులు రెడ్డి మల్ల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి చావగాని ఉపేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేడిదపల్లి డొంక సమీపం లో ఉన్న ఈత వనాలను వారు పరామర్శించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా ఈత చెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గౌడ్ కుటుంబాల పొట్టపై కొట్టేలా అధికారులు వ్యవహరించడం బాధాకరమన్నారు. వేసవి కాలంలో ఈతవనాలకు నిప్పంటించడం వల్ల వందలాది గీత కార్మికుల కుటుంబాలు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఒక ఈతచెట్టు పెరిగి గీతకు పనికిరావడానికి ఎన్నో సంవత్సరాలు పడుతుందని, అలాంటి చెట్లను క్షణాల్లో దహనం చేయడం అమానుషమని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు ప్రజల జీవనాధారాన్ని కాపాడాల్సింది పోయి, వారి కష్టాలను మరింత పెంచేలా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ ఘటన వెనుక ఉన్న బాధ్యులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన గీత కార్మికులకు తక్షణ నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇకపై ఎక్కడైనా ఈతవనాలకు హాని కలిగించే చర్యలు జరిగితే గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గౌడ్ అన్నల జీవనాధారమైన ఈతవనాలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని, గీత కార్మికుల కష్టాలను గుర్తించి వారికి భరోసా కల్పించాలని నాయకులు కోరారు.

## సింగరేణి మండలం లో ఘనంగా మహిళా వారోత్సవాలు







**కారేపల్లి, మే 25, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నివేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం సింగరేణి మండల పరిధిలోని బస్వాపురం, ఉసిరికాయలపల్లి, నానునగర తండా గ్రామ పంచాయతీలలో మహిళా వారోత్సవాల కార్యక్రమం ఆయా పరిధిలోని సూపర్వైజర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మాట్లాడుతూ మహిళలు తీసుకోవలసిన ఆహారము, ఆకుకూరలలో గల పోషక విలువలు, పౌష్టికరమైన ఆహార పదార్థాల గురించి వివరించనైంది, జంక్ ఫుడ్ తీసుకోకుండా ఉండాలని ఇంటి వద్ద చేసుకునే ఆహార పదార్థాలను మాత్రమే తినాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. బాలికలు 18 సంవత్సరాల నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలి లేనియెడల ఆ వివాహము సాట్టరీత్య నేరమవుతుంది, చట్ట ప్రకారం శిక్షకు అర్హులవుతారు. మైనర్ బాలికకు వివాహం జరిగితే ఆరోగ్యపరమైన ఇబ్బందులు కలుగుతాయని వివరించారు. గర్భిణీలకు, బాలింతలకు, యుక్తవయసు బాలికలకు ఎనిమీ టెస్ట్ చేయడం జరిగింది, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ టాబ్లెట్లు ఇవ్వడం, అదేవిధంగా వారికి మంచి ఆకుకూరలు, కూరగాయలు ప్రతిరోజు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుగులోత్ వరలక్ష్మి, మాలోత్ విజయ, సెక్టార్ సూపర్వైజర్ లు టి.గీతాబాయి, మాలతి కుమారి, ఎం రమణ, ఉప సర్పంచ్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు గర్భిణీలు, బాలింతలు, యుక్తవయసు బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజు మృతదేహం వద్ద నివాళులర్పించిన సర్పంచులు



**కారేపల్లి, మే 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ గ్రామంలో గొగ్గల నాగరాజు సోమవారం అనారోగ్యంతో మరణించినాడు. ఈ విషయం తెలుసుకున్న సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గాదెపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, కోమట్ల గూడెం సర్పంచ్ ఎర్రిపోతు జయసుద, మోట్ల గూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య, అప్పయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ లు నాగరాజు మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులకు మూడువేల రూపాయల ఆర్థిక సాయం చేసి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణి చేసిన భరణిపాడు గ్రామపంచాయతీ



**వేంసూర్ మే 25 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని భరణిపాడు గ్రామపంచాయతీలు ఉపాధి హామీ కూలీలకు ఈరోజు సర్పంచ్ ప్రసాద్ రావు అధ్యక్షతన మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది కూలీలు చాలా ఎండ తీవ్రత ఎక్కువైనందున రెండు మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు స్థాయి ఎక్కువగా ఉన్నందున గ్రామపంచాయతీ వారు మంచి ఆలోచన చేసి మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరస ప్రసాదరావు ఉప సర్పంచ్ లక్ష్మి గ్రామ పెద్దలు కురపాటి నాని మందపాటి అమెరికా రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ ఆదినారాయణ మొదలైన వారు పాల్గొన్నారు




- అతలాకుతలమవుతున్న ప్రజలు
- నిర్మానుషంగా మారిన కొన్ని ప్రాంతాలు
- మండే ఎండలకు ప్రయాణికుల కష్టాలు
- ఏసి, కూలర్లకు భారీ డిమాండ్
- నిప్పుల కొలిమిగా మారిన బోనకల్ మండల కేంద్రం
- ఎండలకు తగు జాగ్రత్తలు పాటించాలని సూచనలు జారీ చేస్తున్న అధికారులు

**బోనకల్, మే 25 (ప్రజా జ్యోతి):** మండలంలో భానుడి భగభగ సోమవారం విపరీతంగా కనిపించింది. మండే ఎండలతో మండల ప్రజలు అతలాకుతలమయ్యారు. తీవ్రమైన వడగాలులు, ఉక్కపోతతో మండల ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అయితే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరుతున్నారు. సోమవారం బగ్గుమన్న ఎండవేడికి బోనకల్ మండల కేంద్రం నిప్పుల కొలిమిగా మారింది. తీవ్రమైన ఉక్క పోత ప్రాణాంతకంగా వడగాలులు విస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ఏప్రిల్ మాసం నుండే ఎండ తీవ్రత అధికంగా కనిపించింది. ప్రజలు కూడా ఎండవేడికి సాయంత్రం 6 గంటల సమయం తర్వాతనే బయటకు వస్తున్నారు. అయితే ఉద్యోగులు, వీధి వ్యాపారులు, రోజువారి కూలి పనుల కోసం వెళ్లేవారు తప్పనిసరి పరిస్థితుల్లో సెగలుగకుతున్న ఎండల్లో తీవ్ర ఇబ్బందులు పడుతూ వెళ్తున్నారు. ఈ ఎండవేడికి ప్రజలు ఇళ్లల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వదిలి ఉండలేకపోతున్నారు. ఎండవేడికి తట్టుకోలేక ఏసీలు, కూలర్లకు డిమాండ్ ఎక్కువగా ఉన్నా సరే తప్పనిసరి పరిస్థితులలో కొనుగోలు చేస్తున్నారు. ఇక మధ్యతరగతి కుటుంబం అయితే ఇంట్లో ఉన్న ఫ్యాన్ తోనే సరిపెట్టుకునే పరిస్థితి కనిపిస్తుంది. ఎండ వేడిమి కి తట్టుకోలేక ఉదయం నుండి సాయంత్రం వరకు ఏసీలు, కూలర్లు ఆగమన్న ఆగటం లేదు. దీంతో కరెంటు మీటర్లు కూడా గిరగిరా తిరుగుతున్నాయి. మండలంలో భానుడి ప్రతాపం విపరీతంగా కనపడింది. కొన్ని ప్రాంతాలు నిర్మానుషంగా మారాయి. గత వారం రోజులగా ఎండలు విపరీతంగా మండాయి. సోమ వారం నుండి రోహిణి కార్తి మొదలవడంతో ఉష్ణోగ్రతలు అమాంతంగా పెరగడం వల్ల ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొన్నది. ప్రయాణికులు కూడా మండే ఎండలకు అతలాకుతలమై ఎక్కడా నిలబడలేని పరిస్థితి దాపురించింది. కిటకిటలాడే ఖమ్మం బస్టాండ్ సెంటర్ ఏరియా కొంతవరకు నిర్మానుషంగా కనిపించింది. దీనిని బట్టి ఎండ తీవ్రత ఎంతగా ఉన్నదో కనిపించింది. ఇంకా 15 రోజుల వరకు ఎండలు విపరీతంగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రతిరోజు తెలుపుతూనే ఉన్నది. ఎండలు తీవ్రంగా ఉంటాయని ప్రజలు అత్యవసరమైతేనే బయటికి రావాలని అధికారులు ప్రతిరోజు తెలుపుతూనే ఉన్నారు. ఎండకు బయటకు రావాలంటే తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా తీసుకొని అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని హెచ్చరికలు కూడా జారీ చేస్తున్నారు. భానుడి భగభగకు శరీరంపై తీవ్ర ప్రభావం పడి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున మండల ప్రజలు ఎండలకు బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా అధికార యంత్రాంగం సోషల్ మీడియాలో ప్రతిరోజు సూచనలు జారీ చేస్తూనే ఉన్నారు. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉండాలని, అనవసరమైన తినుబండారాలు తినకుండా పండ్లు ఎక్కువగా వాడాలని అదేవిధంగా మజ్జిగ అధికంగా తీసుకోవాలని మండల అధికారులు తెలియజేస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి మండే ఎండలకు బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు తెలియజేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమ్మె తప్పదు

- . 26 వేల కనీస వేతనాల పెంపుకై కదం తొక్కుదాం .
- ఎం.నరసింహ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**కల్లూరు, మే 25 : ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేలాదిమంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాల జీవోలు సవరించి కనీస వేతనాలు పెంచాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డు తీర్మానించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేసి ఏడాది గడుస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ విమర్శించారు.. సోమవారం కల్లూరులో జరిగిన యూనియన్ ఖమ్మం ప్రథమ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, జిల్లా ఏరియా సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పారిశుధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కాంట్రాక్టు కార్మికులకు 26వేల వేతనం పెంచాలని, ఏజెన్సీల విధానం రద్దుచేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు అందించాలన్నారు. జాతీయ,పండగ,ఆర్జిత సెలవులు ఇవ్వాలని, ఒక నెల వేతనం ఆస్పత్రి కార్మికులకు బోనస్ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నేతృత్వంలో జరిగే ప్రతి పోరాటంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కనీస వేతనాల జీవోలు సవరణకు నోచుకోక దాదాపు పుష్కరకాలం గడిచిపోయిందని దీని ఫలితంగా వేలాది మంది కార్మికులు తీవ్రమైన ఆర్థిక దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కావడం లేదని ప్రభుత్వ ఉదాసీనత వైఖరి కారణంగా ఏజెన్సీ నిర్వాహకులు ఆగడాలు పెరిగిపోయాయని, కార్మికులకు సరైన వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.

> ››› ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు మాట్లాడుతూ

ప్రభుత్వ ఆసుపత్రుల పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ సర్వీసెస్ కోసం ప్రభుత్వం ఐ హెచ్ఎఫ్ఎంఎస్ నోటిఫికేషన్ ద్వారా మూడు సంవత్సరాల కాల వ్యవధితో ఏజెన్సీలను ఎంపిక చేసే విధానం కొనసాగుతున్నదని ప్రస్తుత ఏజెన్సీల కాల పరిమిత ముగిసి ఏడాది అవుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వైద్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రస్తుత ఏజెన్సులకే గడువులు పెంచుతూ అనుమతులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. జీవో నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందిస్తున్నామని చెబుతున్న లోపభూయిష్ట అమలు విధానంతో కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా కార్మికుల కష్టం కాంట్రాక్టర్ల జేబులోకి వెళుతుందని అన్నారు. ఆసుపత్రుల కార్మికులకు వేతనాలు పెంచాలని విధులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండానే అనేక రూపాల్లో ఆందోళనలు అధికారులకు విన్నపాలు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు 26వేల కనీస వేతనం పెంచకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. వేతనాల పెంపు పోరులో కార్మికుల పెద్ద ఎత్తున కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, కార్య నిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు తడికమల్ల యోబు కుమార్ , ఓడల కృష్ణమూర్తి, సయ్యద్ వజీర్ మియా, మణి రాజు, చిన్న మెడికల్ కాంట్రాక్టర్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్ నాయకులు యామాల రాజు, ఇస్లావత్ వంశి, ఉండేటి ఆనందరావు, తోట పద్మ, ఇనపనూరి కుమారి, ఇరుకుల పాటి పద్మా తదితరులు పాల్గొన్నారు.






# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**కారేపల్లి, మే 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బోడ సెట్రామ్ – నీలిమ ల కుమారుడు వివాహము సోమవారం నిర్వహించారు. ఈ వివాహ కార్యక్రమానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై నూతన వధూవరులగు సంజయ్, శ్రీవల్లి లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, అజ్మీర నాగేంద్ర, గిరిజన నాయకులు అజ్మీర శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెర్సీ వృద్ధుల శరణాలయంలో స్టెల్లా జన్మదిన వేడుకలు

- వృద్ధుల శరణాలయానికి రైస్ సరుకులు నూనె కూరగాయలు పంపిణి చేసిన ప్రజా జ్యోతి విలేకర్ బోయ ప్రసాద్



**వేంసూరు మే 25 ప్రజాజ్యోతి** మానవసేవే మాధవసేవంటూ అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రజా జ్యోతి విలేఖరి బోయ ప్రసాదు ఈరోజు తన రెండవ కూతురు జన్మదిన వేడుకలు సందర్భంగా మెర్సీ వృద్ధుల శరణాలయం వేంసూర్ వారికి రైస్ కూరగాయలు సరుకులు సరఫరా చేశారు. తన కూతురు జన్మదిన వేడుకలు బాహటంగా వృధా ఖర్చు చేయడం కంటే ఆసరాగా వృద్ధులకు కొంత మట్టుకు మనం చేయూతనిచ్చగలిగితే అది దేవునికి సంతోషి పెట్టేది అని ఆలోచనతో తను ఈరోజు వృద్ధుల శరణలయంకు ఒక నెల సరిపోను సరుకులు పంపిణీ చేశారు వృద్ధులు చిన్నపిల్లలతో సమానం వారికి ఆసరాగా ఉండటం మానవత్వం కలిగిన మనుషులు యొక్క ధర్మం అంటూ తన చేస్తున్న ఈ పనిని అనేకులకు ఆదర్శంగా మారివేంసూరు వృద్ధాశ్రంలో ఏ తోడు లేనటువంటి వారికి సహాయం చేయటానికి ముందుకు వచ్చారు అనేకమంది దాతలు రావాలని ఆయన ప్రేమతో కోరుతున్నా అంటూ చెప్పారు.

# భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్



**కారేపల్లి, మే 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామపంచాయతీ బొడ్రాయి సెంటర్ లో అంగన్వాడీ స్కూలు వద్ద మహిళ శ్రీ శక్తి భవన నిర్మాణం కొరకు సోమవారం సర్పంచ్ బానోతు స్వాతి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందటం కోసం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది.మహిళలు సంఘటితంగా ఐక్యంగా ఆర్థికంగా ఎదిగి ప్రతి మహిళ ఆర్థిక పురోగతి సాధించాలనే ఉద్దేశంతో, అభివృద్ధిలో భాగంగా చర్చలు, తీర్మానాల కొరకు భవనాలు ఎంతైనా అవసరమని ఈరోజు భువన శంకుస్థాపన చేసుకున్నాము. గ్రామంలోని మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీను, వార్డ్ మెంబర్లు, ఈవో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు దారావత్ పాండ్యా నాయక్, గుగులోత్ శ్రీను నాయక్, గ్రామ పెద్దలు, యూత్, తదితరులు పాల్గొన్నారు.